రాగం : ఖరహరప్రియ (22వ మేళకర్త రాగం) (క) రచన : కీ॥శే॥ దాశరథి
కాఫీ (హిం) సంగీతం : ఎం. చిత్తరంజన్
తాళం : చతురస్ర (క), కహరువా (హిం) గానం : బి. శోభారాణి

# 39. కలువల రాజా చలువల రాజా

ప॥ కలువల రాజా చలువల రాజా

మము బాధించుట నీకింత మోజా ॥కలువల॥

చ॥1 మధుమాస నిశలలో మా విరహ దశలలో

కనికరించక - మము కాల్చేవా

గగనాన తారతో కలసి ఆడే నీవు

భువిపైన మమ్ములను పొగిలించుతావా ॥కలువల॥

చ॥2 అమృత ధారలవాడా కుముదమ్ములకు రేడా

ప్రియునికి నా బాధ వివరించుతావా

కొలనులో నిను చూచి కనులలో నిను గాంచి

మదిని నిన్నెంచి మురిసిపోతాము ॥కలువల॥